www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 25 ఫిబ్రవరి 2024

5



కోనసీమ

మున్సిపల్ కార్యాలయంలో ఆశీల వేలం

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పరిధిలోని ఆశీల వసూలుకు సంబంధించి బహిరంగ వేలం శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి.రాము సమక్షంలో జరిగింది. ఈ వేలంలో ఏడుగురు పాటదారులు పాల్గొన్నారు. రూ.26.19 లక్షల తో పాట మొదలు పెట్టగా నందికోళ్ల శ్రీనివాస్ రూ.26.26 లక్షలకు పాటపాడి మార్కెట్, రోడ్డు మార్జిన్లలోవ్యాపారుల నుంచి ఆశీల వసూలు పాట 2024-25 సంవత్సరానికి దక్కించుకున్నారు. మేకల కబేళా వద్ద ఆశీల వసూలుకు రూ.1.01 లక్షలకు పాట ప్రారంభం కాగా రూ.1.03 లక్షలకు రహీల్ సుల్తానా పాట దక్కించుకున్నారు. మూడవది బస్టాండ్ వద్ద, పాత పార్కు వద్ద టాయిలెట్స్, శ్మశానం వద్ద పచ్చిగడ్డి పాటకు ఎవరూ రాకపోవడంతో వాయిదా వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది జెవిఎస్.శాస్త్రి, ఆర్ ఐ వి ప్రభాకర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల మోదం.. ఆశావహుల ఖేదం..

- మెజారిటీ సీట్లలో కన్ఫర్మ్
- ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితా విడుదల
- ఉమ్మడి జిల్లాలో 9 టిడిపి, 2 జనసేనకు కేటాయింపు
- మిగిలిన స్థానాలపై కొనసాగుతున్న ఉత్కంఠ
- అసంతృప్తిలో పలువురు ఆశావహులు
- జగ్గంపేటలో బోరున విలపించిన జనసేన ఇన్‌ఛార్జి సూర్యచంద్ర


బండారు సత్యానందరావు
కొత్తపేట


వేగుళ్ల జోగేశ్వరరావు
మండపేట


దాట్ల సుబ్బరాజు
ముమ్మిడివరం


మహాసేన రాజేష్
పి.గన్నవరం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఎపిలో టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులను ఆ పార్టీల అధినేతలు శనివారం ప్రకటించారు. దీనిలో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొదట జాబితాలో జనసేనకు రెండు, టిడిపికి 9 సీట్లను కేటాయించారు. రాజానగరంలో జనసేన అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణకు, కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీకి టిక్కెట్లు ఖరారయ్యాయి.

టిడిపి నుంచి తుని అభ్యర్థిగా యనమల దివ్యకు, పెద్దాపురం నుంచి మూడోసారి సిట్టింగ్ ఎంఎల్ఎ, మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్పకు, జగ్గంపేట జ్యోతుల నెహ్రూ, అనపర్తి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమండ్రి సిటీ సిట్టింగ్ ఎంఎల్ఎ భవాని భర్త ఆదిరెడ్డి వాసు, ముమ్మిడివరం దాట్ల సుబ్బరాజు, మండపేట సిట్టింగ్ ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, కొత్తపేట మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, పి.గన్నవరం మహాసేన రాజేష్‌లకు సీట్లు దక్కాయి. అయితే మిగిలిన స్థానాల్లో ఎవరెవరు ఎక్కడ నుంచి పోటీ చేస్తారనే ఉత్కంఠ నెలకొంది.

ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన చోట్ల అన్ని నియోజకవర్గాల్లోనూ టికెట్లు ఆశించి భంగపడిన ఆశావహుల నుంచి అసంతృప్తులు, అలకలు ఇరు పార్టీల్లోనూ కనిపిస్తున్నాయి. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలో ఉన్న మూడు సిట్టింగ్ సీట్లపై స్పష్టత రాగా రాజమహేంద్రవరం రూరల్‌లో అక్కడి ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరికి టికెట్ కన్ఫార్మ్ చేయలేదు. దాంతో ఆయన అలకపూనినట్లుగా సమాచారం. ఈ నియోజకవర్గంలో పరిణామాలు ఎటు దారి తీస్తాయో అనే ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో అన్ని సిట్టింగ్ ఎంఎల్ఎ అభ్యర్థులను ప్రకటించినప్పటికీ రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాన్ని మినహాయించడం చర్చనీయాంశమైంది. రాజమహేంద్రవరంలో సిట్టింగ్ ఎంఎల్‌శ్రీ ఆదిరెడ్డి భవాని స్థానంలో ఆమె భర్త వాసుకి టిక్కెట్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.

బయట పడిన అసంతృప్తులు

అన్నిచోట్ల సీట్లు ఆశించిన జనసేన నేతలు తమ అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. జగ్గంపేట, కొత్తపేట వంటి నియోజకవర్గాల్లో ఆ నేతలు టిక్కెట్లు వస్తుందని ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఆయా సీట్లు టిడిపి ఖాతాలోకి వెళ్లడంతో జనసేన నేతలు ఎలా సహకరిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఇరు పార్టీల నేతలు తమ శ్రేణులను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు పెట్టుకున్నారని అందుకు సహకరించాల్సి వస్తుందని ఓట్లు బదిలీ కచ్చితంగా జరగాల్సి ఉంటుందని చెబుతున్నప్పటికీ కింద స్థాయిలో పార్టీ శ్రేణులు మాత్రం తీవ్రమైన అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా జగ్గంపేటలో జనసేన ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్ర గత 90 రోజులుగా ఇంటికి దూరంగా ప్రజలకు దగ్గరగా అనే కార్యక్రమంతో విస్తతంగా పర్యటించి టిక్కెట్ తనదే అనే ఆశాభావంతో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళుతూ ప్రచారం చేస్తున్నారు. ఆయన ఆశించిన జగ్గంపేట సీటును టిడిపికి కేటాయించడంతో సూర్యచంద్ర, ఆయన అనుచరులు బోరున విలపించారు. కిర్లంపూడి మండలం గోనాడ నుంచి గోకవరానికి భార్యతో కలిసి నిరసనగా పాదయాత్ర నిర్వహించారు.

అచ్యుతాపురంలో తన తుదిశ్వాస విడుస్తాన్నంటూ ప్రకటించడంతో పాదయాత్రపై ఉత్కంఠ కొనసాగింది. కాకినాడ రూరల్‌లో మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి భర్త టిడిపి సీనియర్ నేత సత్యనారాయణ మూర్తి రెండు రోజుల క్రితం తన అసంతృప్తిని వెళ్లగక్కారు. జనసేనకు సహకరించేది లేదని విలేకర్ల సమావేశంలో స్పష్టం చేశారు. పి.గన్నవరం సీటుని మహాసేన రాజేష్‌కు కేటాయించడంతో ఆగ్రహించిన టిడిపి మండల అధ్యక్షుడు తోలేటి సత్యనారాయణమూర్తి రాజీనామా చేశారు. రాజేష్ పేరును ప్రకటించడంపై పార్టీ మండల కార్యాలయానికి తాళం వేసి ఆయన ఈ సందర్భంగా నిరసన తెలిపారు.

కొత్తపేట సీటుపై జనసేన నాయకుడు బండారు శ్రీనివాస్ ఆశలు పెట్టుకున్నారు. ఐదేళ్లుగా ప్రజలతో మమేకమై భారీగా ఖర్చు కూడా చేశారు. ఆయనను కాదని సీటు మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకు కేటాయించారు. అక్కడ శ్రీనివాసు టిడిపికి ఏ మేరకు సహకరిస్తానేది చర్చనీయాంశంగా మారింది. గత ఎన్నికల్లో ముమ్మిడివరంను మొట్ట మొదటి సీటుగా జనసేన ప్రకటించింది. ఇక్కడ ముమ్మిడివరం నియోజకవర్గ నుంచి ఆశలు పెట్టుకున్న పితాని బాలకృష్ణ స్థానంలో దాట్ల బుచ్చిరాజుకి అవకాశం దక్కింది. అటు రాజానగరంలోనూ టిడిపి నేతలు ఇప్పటికే అసంతృప్తిని అధినేత ముందే ప్రదర్శించారు. దీంతో ఈ రెండు స్థానాల్లోనూ జనసేనకు టిడిపి నుంచి సహకారం ఎలా ఉంటుందనేదని వేచిచూడాలి. అలకలు, అసంతృప్తులకు అవకాశం ఇచ్చిన తొలి జాబితాలోనే ఇలా ఉంటే రాబోయే మిగిలిన సీట్ల విషయంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనే చర్చ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

పి. గన్నవరం టిడిపి కార్యాలయానికి తాళం

మామిడికుదురు పి.గన్నవరంలో గత నెలలో ప్రారంభించిన నియోజకవర్గ టి డి పి కార్యాలయానికి స్థానికేతరులైన సరిపల్లి రాజేస్‌కు టిడిపి అభ్యర్థిగా ఖరారు చేయడాన్ని నిరసిస్తూ శనివారం మండల శ్రేణులు కార్యాలయానికి తాళం వేశారు. పి గన్నవరం మండలశాఖ అధ్యక్షులు తోలేటి సత్తిబాబు అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.

మృతుడు కోటి రాజు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన శిరోముండనం కేసులో ప్రధాన సాక్షి అయిన కోటిరాజు ఇటీవల మతి చెందాడు. మృతునిభార్య నాగమణి, కుటుంబసభ్యులను రాష్ట్ర కుల వివక్ష పోరాట సమితి కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కలగజేశారు. ఆయన వెంట దళిత సంఘం సీనియర్ నాయకులు అయితా బత్తుల రామేశ్వరరావు, కెవిపిఎస్ కాకినాడ జిల్లా కార్యదర్శి కె. సింహాచలం, శిరోముండనం బాధితులు చల్లపు పట్టాభి రామయ్య, వి.రామకష్ణ, జిల్లా కెవిపిఎస్ ఉపాధ్యక్షులు శెట్టిబత్తుల తులసీరావు, అల్లవరం మండల కార్యదర్శి గడ్డం విజయకుమార్, కాశీ వెంకటరావు, జిల్లా సిపిఎం నాయకులు నూకల బలరాం తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.


కోటిరాజు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాల్యాద్రి తదితరులు

నియోజకవర్గంలో 17,658 ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలో 17658 ఇళ్ల పట్టాలు అందించామని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. వాడపాలెం, బిళ్ళకుర్రు వానపల్లి, గ్రామాల మహిళలతో ఆత్మీయ సభ శనివారం ఎంపిపి మార్గాల గంగాధర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎల్ఎ జగ్గిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో డ్వాక్రా మహిళలకు 4 విడతలుగా రుణమాఫీ చేసి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మన జగనన్నను మళ్ళీ గెలిపించుకోవాలని పేర్కొన్నారు.మన కొత్తపేట నియోజకవర్గంలో రూ.219.60 కోట్ల లబ్ది వై.యస్.ఆర్. ఆసరా పథకం ద్వారా అందించామన్నారు. అనంతరం ఆడపడుచులు లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో గొల్లపల్లి డేవిడ్ రాజ్, బండారు రాజా, గూడపాటి రమాదేవి, ముత్యాల వీరభద్రరావు, రెడ్డి చంటి, నెల్లి లక్ష్మీపతిరావు, గొల్లపల్లి శ్రీనివాసరావు, సాక జానకి రామారావు ఎంపిటిసి సభ్యులు సర్పంచులు పాల్గొన్నారు.


వానపల్లిలో లబ్దిదారులకు ఆసరా చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

ప్రజా సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం: విప్పర్తి

ప్రజాశక్తి-అంబాజీపేట

ప్రజాసంక్షేమమే సిఎం జగన్ లక్ష్యమని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. పసుపల్లిలో సర్పంచ్ మట్టపర్తి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం నూతనంగా నియమితులైన నియోజకవర్గ ఇన్ చార్జ్, విప్పర్తి వేణుగోపాలరావు, మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ లు కలిసి వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి కి మద్దతు గ్రామస్తులను కోరారు. అనంతరం నాయకులు, గ్రామస్తులు వారికి శాలువాలు పూలమాలలు వేసి సత్కరించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విప్పర్తి గ్రామ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. . ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి సిఎం జగన్‌కు మరోసారి అవకాశం కల్పించి ఆశీర్వదించాలనికోరారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు బూడిద వరలక్ష్మి, గ్రామ శాఖ గంటి శ్రీనివాస్, వక్కలంక రాధాకష్ణ, జెసిఎస్ కన్వీనర్ దొమ్మేటి సత్య మోహన్, ఎస్.రామకష్ణ, వాసంశెట్టి పెద్దబాబు, కోనపురెడ్డి వెంకట్రావు, గంటి సత్తిపండు, దొమ్మటి సూర్య, మెల్లం ప్రసాద్, పినిపే ప్రసాద్, అడ్డగల సాయిరాం, నాయకులు పాల్గొన్నారు.


పసుపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న విప్పర్తి వేణుగోపాలరావు


సిఎం జగన్‌తో పాటి శివకుమార్

జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులుగా శివకుమార్

ప్రజాశక్తి-రాజోలు

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ వైసిపి పరిశీలకులుగా రాజోలు నియోజకవర్గానికి చెందిన వైసిపి సోషల్ మిడియా జిల్లా కన్వినర్ పాటి శివకుమార్ ను నియమించారు.

ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావవేశంలో శివకుమార్ మాట్లాడుతూ ఎపిలో త్వరలో జరిగే ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. దేశంలో ఇప్పటి వరకు ఎంతో మంది ముఖ్యమంత్రులు అయ్యారని, ప్రస్తుతం సిఎం వైఎస్ జగన్‌లా పరిపాలన ఎవరూ చేయలేదన్నారు. మూడున్నరేళ్లలోనే ఏకంగా 98.44 శాతం హామీలు అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌దేనని కొనియాడారు. సిఎం జగన్ సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీలేని పోరాటం చేస్తున్నారన్నారు. తనపై నమ్మకంతో ఇంతటి అవకాశం ఇచ్చిన సిఎం కు కృతజ్ఞతలు తెలిపారు.

రైతుల పోరాటానికి సిపిఎం మద్దతు

ప్రజాశక్తి-అమలాపురం

సిపిఎం డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కోనసీమ జిల్లా కమిటీ అధ్వర్యంలో అమలాపురంలో శనివారం ఢిల్లీ రైతాంగ పోరాటానికి మద్దతు తెలియజేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఢిల్లీ సరిహద్దులో కనీస మద్దతు ధర కోసం ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసుల దాడిలో శుభకరణ్ సింగ్ మరణించడం పట్ల డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సిపిఎం కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిందిఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతు సమస్యలను పరిష్కరించలేని కేంద్ర బిజెపి ప్రభుత్వం దీక్ష చేస్తున్న రైతును చంపడం దుర్మార్గమని దీనిని ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలని పిలుపు నిచ్చారు. రైతులు చేస్తున్న పోరాటానికి అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోడి కార్పొరేట్లకు రెడ్ కార్పెట్లు పరుస్తూ రైతులపై ముళ్ల బులెట్లు కురిపిస్తున్న వైఖరిని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శులు కె.కష్ణవేణి, జి.దుర్గా ప్రసాద్ మాట్లాడపతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తోందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు గనులు విద్యుత్, అటవీ సంపదలను, రవాణా, బ్యాంకులు, ఎల్ ఐసి తదితర సంస్థలన్నిటిని అదానీ, అంబానీ తదితర కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్ప చూస్తోందని అన్నారు. కార్పొరేట్ కంపెనీల లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లు తెచ్చిందన్నారు. మోడి కార్పొరేట్లకు రెడ్ కార్పెట్లు పరుస్తూ రైతాంగంపై ముళ్ళ బులెట్లు కురిపిస్తున్న వైఖరిని ఖండించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.


అమలాపురం లో సిపిఎం, సిఐటియు నాయకుల నిరసన

కేంద్ర ప్రభుత్వం రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసిన మరొక రూపంలో వాటిని అమలు చేయాలని చూస్తోందన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ముందు పెట్టిందని కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యవసర వస్తువులన్నింటిపైన జిఎస్‌టి పేరుతో పన్నులు పెంచిందన్నారు. గత పదేళ్లలోబిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల అదాని, అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఒక లక్షా యాభైవేల మంది బలవన్మరణం పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భాస్కర్ రావు, విప్పర్తి మోహన్ రావు, సబ్బతి రాంబాబు, లక్ష్మణరావు, డి.సత్యనారాయణ, బుంగ సత్యనారాయణ, టి.సత్య నారాయణ, ఎస్.మేరీ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ వెంకట్రావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎస్.యానాం గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడిన దివంగత మాజీ సర్పంచ్ పెట్టా వెంకట్రావు సేవలు చిరస్మరణీయమని గ్రామస్తులు అన్నారు. మాజీ సర్పంచ్ వెంకట్రావు వర్ధంతి సందర్భంగా శనివారం ఆ గ్రామంలో ఆయన చిత్రపటానికి గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన గ్రామాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ జోగి రాజేశ్వరి, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షులు పెట్టా అప్పారావు, మాజీ ఉప సర్పంచ్ పెట్టా మురళి, గ్రామ పెద్దలు జోగి రాజా, లంకే శ్రీను, అయితా బత్తుల సూరిబాబు, లంకే చిరంజీవి, బడుగు అబ్బులు, లంకే సహదేవుడు,అంబటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


వెంకట్రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

రైల్వేలైన్ భూసేకరణ వేగవంతంపై హర్షం


రైల్వే నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -అమలాపురం


కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్‌కు సంబంధించి అమలాపురం-గుడిమెళ్లంక మధ్యన భూసేకరణ కు రైల్వే అధికారులతో కలిసి రాష్ట్ర రెవెన్యూ అధికారులు సర్వే పూర్తిచేస్తూ, అలైన్మెంట్ నిర్ధారిస్తున్నందుకు కోనసీమ రైల్వే సాధన సమితి (కెఆర్ఎస్ఎస్) హర్షం వ్యక్తం చేసింది. రోళ్లపాలెం, పేరూరు పంచాయతీ, బోడసకుర్రు బ్రిడ్జి సమీపంలో రైల్వే లైన్ కోసం భూసేకకరణకు గుర్తించిన ప్రాంతాలను, అక్కడ పాతిన సర్వే రాళ్లను, మార్కింగ్స్‌ను శనివారం కెఆర్ఎస్ఎస్ నాయకులు పరిశీలించారు. భూసేకరణ పూర్తి అయితే రైల్వే ట్రాక్ నిర్మాణం చేపట్టడం వీలుపడుతుందన్నారు. గౌతమి రైల్వే బ్రిడ్జ్ ట్రాక్ నిర్మాణం మొదలవుతుందని, వశిష్ట, వైనతేయ బ్రిడ్జిల పిల్లర్స్ నిర్మాణం తుది దశకు చేరుతున్నందున ట్రాక్ నిర్మాణానికి చర్యలు ఆలస్యం లేకుండా చేపట్టాలని, కెఆర్ఎస్ఎస్ విజ్ఞప్తి చేసింది. కోనసీమ రైల్వే ప్రాజెక్ట్ కు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇటీవల రూ.50 కోట్లు విడుదల చేసినందుకు కెఆర్ఎస్ఎస్ హర్షం వ్యక్తం చేసింది. ఇటీవల కేంద్ర బడ్జెట్ లో రూ.300 కోట్లు కోనసీమ రైల్వే లైన్‌కు కేటాయించిందని, నిధులు విడుదల జరుగుతున్నందున స్థల సేకరణ త్వరగా పూర్తిచేసి రైల్వే కు అప్పగించాలని కెఆర్ఎస్ఎస్ కోరింది. అలైన్మెంట్ పరిశీలనలో కెఆర్ఎస్ఎస్ కన్వీనర్ డాక్టర్ ఇఆర్.సుబ్రహ్మణ్యం, నాయకులు సప్పా నాగేశ్వరరావు, ఉప్పుగంటి భాస్కరరావు, ఎరగార్త వెంకటే శ్వరరావు, దొమ్మేటి సత్యనారాయణ మూర్తి, గ్రామ పెద్దలు జి.నరసింహమూర్తి, జి.రాంగోపాల్, డాక్టర్ చిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. రైల్వే ప్రాజెక్ట్ పనులు వేగవంతం కావడం, రాష్ట్ర వాటాగా రూ50 కోట్లు విడుదల కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన వారిలో కెఆర్ఎస్ఎస్ నాయకులు, ఎంఎల్‌సి కుడుపూడి సూర్య నారాయణ రావు, కల్వకోలను తాతాజీ, బిఎస్ మూర్తి,ఎర్రమిల్లి పాండురంగారావు ఉన్నారు.

చివరి దశకు వైఎస్ఆర్ పార్క్ అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక వైఎస్ఆర్ పార్కు సుందరీకరణలో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 40 లక్షల అంచనా వ్యయంతో జరుగుతున్న పార్కు అభివృద్ధి చివరి దశకు చేరుకున్నాయి. చెరువు చుట్టూ రివిట్మెంట్ తో పాటు చిన్నారుల ఆట వస్తువులు ఏర్పాటు చేయుట, వాకింగ్ ట్రాక్ మరమ్మతులు, గజేబో పార్క్ చుట్టూ కాంపౌండ్ వాల్ పెయింటింగ్ తో పాటు మొక్కలు తదితర అభివృద్ధి పనులు చేయాల్సి ఉంది.టైల్స్, పెయింటింగ్ తదితర 20 శాతం పనులు చేయాల్సివుంది. అయితే గత మూడు నెలల నుంచి పనులు జరుగుతుండడంతో పార్కుకు సేద తీరేందుకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పార్కులో శిథిలమైన బెంచీలను తొలగించాల్సి ఉంది. ఈ విషయంపై మున్సిపల్ ఎఇ సత్యనారాయణను వివరణ కోరగా మరో వారం రోజుల్లో పనులు పూర్తి చేస్తామన్నారు.


పార్క్‌లో ఏర్పాటు చేసిన చిన్నారుల ఆట వస్తువులు


కుమ్మర్ల వీధిలో గడప ..గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న బోసు, సూర్యప్రకాష్

పట్టణంలో సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం


పట్టణంలో సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. 24వ వార్డు కుమ్మర్ల వీధి లో 'గడప..గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్‌తో కలిసి ఆయన పర్యటించారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ అబ్జర్వర్‌గా నియమితులైన చింతలపాటి శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం అయ్యే విధంగా అధికారులకు పలు సూచనలు చేశారు. సిఎం జగన్ చేస్తున్న అభివృద్ధి పథకాలు గురించి వివరించారు. 2024 ఎన్నికల్లో మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బి.వీరవెంకట సత్యనారాయణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ ఛైర్పర్సన్ కొలమూరి శివాజీ, విప్ వాద్రేవు సాయిప్రసాద్, పట్టణ కన్వీనర్ గాదం శెట్టి శ్రీధర్, వార్డు నాయకులు దంగేటి భద్రరావు, బి.వీరబాబు, మండా దుర్గారావు, కౌన్సిలర్లు, నాయకులు, వాలంటీర్స్, గృహ సారథులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఏడిదలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మండపేట

ఏడిద గ్రామంలో పలు అభివృది పనులను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు శనివారం ప్రారంభించారు. పంచాయతీ చెంతనే రూ.24లక్షలతో నిర్మించిన భవనాన్ని, రూ. 25.95 లక్షలతో ఆర్‌బికెని, రూ. 26 లక్షల తో నిర్మించిన వెల్నెస్ సెంటర్ ను, రూ. 12 లక్షలతో నిర్మించిన బిసి కమ్యూనిటీ హాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడిద గ్రామాన్ని మరింత అభి వృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కార్యక్రమ ంలో జెడ్‌పిటిసి సభ్యురాలు కురుపుడి భవాని, ఎంపిపి ఉండమట్ల వాసు, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పేదల ముంగిటకే సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి -మామిడికుదురు

పేదలు ముంగిటకే సంక్షేమ పదకాలు అందించడమే కాకుండా అభివృద్ధి చేపడుతున్న వై సి పి ప్రభుత్వన్ని ఆదిరించి మరో సారి సిఎం జగన్ ప్రభుత్వన్ని అధికారం లోకి తీసుకు రావాలని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు కోరారు. లూటుకుర్రు లో రూ.20.80లక్షల వ్యయంతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ నూతన భవనాన్ని శనివారం ఎంఎల్ఎ ప్రారంభించారు. నగరంలో నూతనంగా నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి కుసుమ వనజకుమారి, జెడ్‌పిటిసి సభ్యుడు కె.అంజిబాబు, సర్పంచ్‌లు అడబాల తాతకాపు, జాలెం రమణకుమారి, ఎంపిటిసి సభ్యులు నామన వెంకటేశ్వరరావు, జాలెం అనూష, కొమ్ముల రాము, కటకంశెట్టి ఆదిత్య,చింతా కుమారి రామకృష్ణ, కొప్పాడి నాగేశ్వర్రావు, చిట్టూరి లక్ష్మీ నారాయణ, విప్పర్తి నాగేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు డి.సురేస్, పిఎస్‌విఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


నగరం లో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

పేరూరు గ్రామం పేరూరు పేటలో 15వ ఆర్థిక సంఘ నిధులతో సిసి డ్రెయిన్ నిర్మాణానికి శనివారం ఉప సర్పంచ్ కుడుపూడి సత్యనారాయణ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరూరు కు ముఖద్వారం అయిన ఈ ప్రాంతంలో సిసి డ్రెయిన్ లేక ఇక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ డ్రెయిన్ నిర్మాణంతో ఇక్కడి ప్రజల కష్టాలు తీరుతాయనిసంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు చొళ్లంగి సుబ్బారామ్, వైసిపి నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యుడు దాసరి డేవిడ్, యిల్ల ఏడుకొండలు, రంకిరెడ్డి సత్తిబాబు, దూలం రాజు, పంచాయతీ కార్యదర్శి సూరపరాజు, వాలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


పేరూరులో సిసి డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఉప సర్పంచ్ తదితరులు

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం ఈదరపల్లిలో శనివారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో మద్దింశెట్టి రాంబాబుకు చెందిన ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ అగ్ని ప్రమాదంలో బాధిత కుటుంబం సర్వస్వం కోల్పోగా ఆపరేషన్ నిమిత్తం అప్పుగా తెచ్చుకున్న డబ్బు కాలి బూడిదయ్యిందని బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. విషయాన్ని తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

నేరాలు ఘోరాలు

సారా స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని గ్రామాల లంకల పరివాహక ప్రాంతాల్లో శనివారం ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తన సిబ్బందితో నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వెలిచేరు పేరవరం లంకల ఇసుక తిన్నెల్లో నాటు సారా తయారు చేయుటకు సిద్ధంగా ఉంచిన పులిసిన సుమారు 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాలిక అదృశ్యం

ప్రజాశక్తి - తాళ్లపూడి

సెల్ మాట్లాడొద్దని తల్లిదండ్రులు హెచ్చరించడంతో పదో తరగతి చదువుతున్న బాలిక అదృశ్యమైంది. ఈ ఘటన తాళ్లపూడి మండలంలో జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మలకపల్లి గ్రామానికి చెందిన పదవ తరగతి చదువుతున్న మౌనిక అనే విద్యార్థినిని సెల్ఫోన్ చూడొద్దని తల్లిదండ్రులు మందలించారు. ఈనెల 17న ఇంటి నుంచి వెళ్లిపోయిందని శుక్రవారం రాత్రి తాళ్లపూడి పోలీసులకు మౌనిక తల్లి ఎల్లారీశ్వరి ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ శ్యామ్ సుందర్ తెలిపారు.

పేకాడుతున్న పలువురి అరెస్ట్

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని అన్నదేవరపేట శివారు తిరుగుడు మెట్ట గ్రామ పరిసరాల్లో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ముగ్గురుని అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. తాళ్లపూడి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ భగవాన్ దాస్ సిబ్బందితో ఈ దాడి చేశారు. నిందితుల నుంచి రూ.5,600 నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

కడియం : మండలంలోని మురమండ గ్రామ శివారు పాతూరి వెంకట్రావుచౌదరి నర్సరీ సమీపాన పేకాడుతున్న ఏడుగురు వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు కడియం ఎస్ఐ టి.కృష్ణసాయి తెలిపారు. వారి నుంచి రూ.34,460 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే మండలంలోని పొట్టిలంక గ్రామానికి చెందిన నాగిరెడ్డి త్రిమూర్తులు మద్యం అమ్ముతుండగా శనివారం దాడి చేసి పట్టుకుని అరెస్టు చేశామని సిఐ బి.తులసీధర్, ఎస్ఐ నాగదుర్గా ప్రసాద్ తెలిపారు. అతని నుంచి నాలుగు బీరు సీసాలు, నాలుగు విస్కీ సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

రైతాంగ పోరాటానికి మద్దతు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఢిల్లీలో రైతాంగ పోరాటానికి క్రమంగా మద్దతు పెరుగుతోంది. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుతో ఈ వారంలో కార్మికుల నిరసనలు హోరెత్తాయి. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై బిజెపి ప్రభుత్వం అమానుషంగా వ్యవహరించిన విషయం విధితమే. కార్పొరేట్లకు బానిసలుగా చేసే విధానాలకు వ్యతిరేకంగా రైతులు నిర్వహించిన ర్యాలీపై ప్రభుత్వం పెల్లెట్ల వర్షం కురిపించింది. ఈ నేపథ్యంలో రైతు సంఘాలకు మద్దతుగా కార్మిక సంఘాలు, ఇతర వామపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు ఇవ్వడంతో జిల్లాలోని కార్మిక సంఘాలు ఐక్యమై తమ గళం వినిపించాయి. కేంద్రంలోని బిజెపి ఇప్పటికైనా కార్పొరేట్‌ల అనుకూల విధానాలపై పునరాలోచించుకోవాలని లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

నిరుద్యోగుల్లో అయోమయం

ఒకే సారి పలు పోటీ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల చేయటంతో నిరుద్యోగుల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రతి ఏటా జాబ్ కాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన వైసిపి ప్రభుత్వం ఆచరణలో పూర్తిగా భిన్నంగా వ్యవహరించడమే ఈ దుస్థితికి కారణం. మెగా డిఎస్‌సి ప్రకటిస్తామని ప్రకటించి రేషనలైజేషన్ పేరుతో పోస్టులకు కోత విధించింది. డిఎస్‌సితో పాటు గ్రూపు-2లతో పాటు పలు కేంద్ర, రాష్ట్ర పోస్టులకు సంబంధించిన మరో 5 రకాల పోటీ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదలయ్యాయి. డిఎస్‌సి పరీక్ష తేదీపై ఇప్పటికైనా అభ్యర్థులు పునరాలోచించాలని కోరుతున్న విషయం విధితమే. ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఒకేసారి పలు నోటిఫికేషన్‌లు విడుదల చేసిందనే విమర్శలు విన్పిస్తున్నాయి.

టిడిపి, జనసేన కూటమిలో జోష్

టిడిపి, జనసేన కూటమి అభ్యర్థుల తొలి జాబితాతో జిల్లాలో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. అయితే కొన్ని స్థానాల్లో క్లారిటీ ఇవ్వకపోవడంతో, మరికొన్ని చోట్ల అసంతృప్తుల అలకలు వెలుగుచూశాయి. తొలి జాబితాలో సీనియర్లకు సైతం స్థానం లభించకపోవటంతో కూటమి శ్రేణులను ఆందోళనకు గురి చేస్తోంది. అధికార వైసిపి అసెంబ్లీ స్థానాలతో పాటు, పార్లమెంటు స్థానాలకు సైతం ఇప్పటికై అభ్యర్థుల జాబితాను దశల వారీగా విడుదల చేసిన విషయం విధితమే. టిడిపి, జనసేన కూటమి ఆలస్యంగా జాబితా విడుదల చేయడం, ఇప్పటికీ కొన్నింటిపై స్పష్టత ఇవ్వకపోవడంతో కేడర్‌లో నిరుత్సాహం కనిపిస్తోంది. వీలైనంత త్వరగా మలి జాబితా విడుదల చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

పెరుగుతున్న ఎండలు.. వ్యాపిస్తున్న వ్యాధులు

జిల్లా ప్రజలను సీజనల్ వ్యాధులు చుట్టుముట్టడంతో అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరగటంతో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులలో ఓపిల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సౌకర్యాలు నేతి బీర చందంగా మారాయి. బ్లడ్ టెస్ట్‌లు మొదలుకొని వివిధ రకాల పరక్షలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రులలో లభించడంలేదు. అత్యధిక మందిని జిల్లాలో ప్రధాన ఆస్పత్రులైన రాజమహేంద్రవరం, కాకినాడకు రిఫర్ చేస్తున్నారు. దీంతో రోగులు వెనకడుగు వేస్తున్నారు. తప్పని సరి పరిస్థితులలో తమ గ్రామాల్లోనే ఆర్ఎంపిలు, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైద్యరంగాన్ని మరింత సేవలు మెరుగు పర్చాలని ప్రజలు కోరుతున్నారు.



పాఠశాలకు నిధుల కేటాయింపు పై హర్షం

ప్రజాశక్తి-అమలాపురం

దశాబ్దాల క్రితం నిర్మించిన అల్లవరం మండలంలోని గోడి గ్రామ పంచాయతీ పరిధి, గోడిపాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో, అక్కడి విద్యార్థులకు కలుగుతున్న ఇబ్బంది గురించి గ్రామస్తులు అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పట్ల వెంటనే సానుకూలంగా స్పందించిన ఎంపీ ఓఎన్‌జిసి అధికారులకు, సంబంధిత విజ్ఞప్తి లేఖలు రాశారు. వారితో మాట్లాడి సహకారం అందించాలన్నారు. ఈ నేపథ్యంలో ఓఎన్‌జిసి వారు రూ.14.82 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గోడి ప్రజలు ఎంతో చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించిన ఎంపీ చింతా అనురాధకి, నిధులు అందిస్తున్న ఓఎన్‌జిసి వారికి శనివారం గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

టిక్కెట్ల కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి-యంత్రాంగం

అమరావతిలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శనివారం ప్రకటించిన టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల తొలిజాబితాను ప్రకటించారు. ఈ జాబితాలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి ముమ్మిడివరం కొత్తపేట, మండపేట, పి.గన్నవరం నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తంచేశారు. వివరాలుఇవి..

మండపేట నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ప్రస్తుత టిడిపి ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఖరారయ్యారు. దీంతో ఈయన అయిదవసారి టిడిపి తరఫున ఎంఎల్ఎ టిక్కెట్ దక్కించుకున్నట్లు అయ్యింది. 2004 నుండి ఇప్పటి వరకు నాలుగుసార్లు ఎన్నికల్లో పోటీ చేయగా 2004 మినహా వరుసగా గెలుస్తూ వచ్చారు. ఇప్పుడు ఐదోసారి టికెట్ దక్కించుకున్నారు. ఎంఎల్ఎ వేగుళ్ల జనసేన పార్టీ ఇన్చార్జ్ వేగుళ్ళ లీలాకష్ణ ను కపిలేశ్వరపురం మండలం వల్లూరు గ్రామంలో వారి స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చే ఎన్నికల్లో కలసి పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి నాయకులు గడి రాంబాబు, శిరంగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితా లో ముమ్మిడి వరం నియోజక వర్గం టిడిపి అభ్యర్థిగా దాట్ల సుబ్బరాజును శనివారం ప్రకటించారు. సుబ్బరాజు ఎంపిక పట్ల నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో చెల్లి అశోక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆలమూరు** టిడిపి,జనసేన ఉమ్మడి అభ్యర్థులు జాబితా విడుదల చేసిన నేపథ్యంలో కొత్తపేట సీటు మాజీ ఎంఎల్ఎ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావుకు కేటాయిస్తున్నామని శనివారం చంద్రబాబు ప్రకటించారు. దీంతో ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థిగా కొత్తపేట నియోజకవర్గం నుంచి తనను ఎంపిక చేయడం పట్ల సత్యానందరావు సంతోషం వ్యక్తం చేశారు. శనివారం మడికిలో పలువురు పార్టీలో చేరికలతో భాగంగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.


లీలా కృష్ణను కలిసిన మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు


మడికిలో టిడిపిలో చేరిన వారితో బండారు సత్యానందరావు


మాట్లాడుతున్న ముమ్మిడివరం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, కాండ్రేగుల గ్రామానికి చెందిన **తుంపాల సీత** W/o. **తుంపాల రాజు** కు చెందిన వ్యవసాయ భూమి ఒరిజినల్ దస్తావేజులు పడిపోయినవి. కాండ్రేగుల గ్రామం నుంచి జగ్గంపేట కేంద్ర సహకార బ్యాంకుకు సంబంధించిన పని నిమిత్తం ఈనెల 22-2-2024వ తేదీన ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యలో పోయినవి. సర్వే నెంబర్లు 259-5a1a, 342-1e1, 342-3, 392-1.
ఈ పొలం ఒరిజినల్ దస్తావేజులు (1) నెంబర్: (1634/1979), దస్తావేజులు (2) నెంబర్: (1635/1979), దస్తావేజులు (3) నెంబర్: (342/1998), దస్తావేజులు (4) నెంబర్: (414/1963) ఈ దస్తావేజులు పోయినవి. దొరికినవారు జగ్గంపేట కేంద్ర సహకార బ్యాంకులో మేనేజర్‌కు గాని తమకు గాని అంద చేయవలసిందిగా కోరడమైనది.

ఇట్లు: **తుంపాల సీత**
W/o. రాజు, కాండ్రేగుల గ్రామం
జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా
ఫోన్:7396696045

PUBLICATION
In the Court of the Hon'ble Senior Civil Judge, Amalapuram
I.A. No. 472 of 2022 in **O.S. No. 65 of 2018**

Between:
Nalla Srinivasa Rao, S/o. Venkata Kasipathi Rao, age 52 years, Garapati Street, Amalapuram.
...Petitioner/ Plaintiff
Vs
Baluvu Santha Kumari, W/o. Haribabu, Near Degree College, Annavaram.
...Proposed 5th Respondent

The above named Plaintiff has instituted the above petition in I.A. No. 472 of 2022 against you, and the same stands posted to **11-03-2024 at 10.30 A.M** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
(By the Orders of the Hon'ble Court)
D.V.V.S.MURTHY
Amalapuram Advocate, Amalapuram
Dt.19-02-2024 Cell: 9848344577

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం: మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు, భీమనపల్లి పంచాయతీ పరిధిలో శనివారం సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన పలు అభివద్ధి కార్యక్రమాల్లో మంత్రి విశ్వరూప్ పాల్గొన్నారు. సూదాపాలెం లో రూ.43.60 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.20.80 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్‌ను, రూ.23.94 లక్షల ఎంతో నిర్మించిన ఆర్‌బికె భవనాన్ని మంత్రి విశ్వరూప్ ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. భీమనపల్లిలో రూ.23.94 లక్షలతో నిర్మించిన ఆర్‌బికె భవనాన్ని కూడా మంత్రి విశ్వరూప్ ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరించారు. అలాగే మంచెంవారిపాలెం లో రూ.30.60లక్షల వ్యయంతో నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భీమనపల్లి పిహెచ్‌సిలో రూ.50 లక్షలతో నిర్మించనున్న పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణానికి మంత్రి విశ్వరూప్ శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు కార్యక్రమాలలో ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి, జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, డాక్టర్ వై ఎస్ ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్ వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మానే శ్రీను,వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, సొసైటీ చైర్మన్ శిరంగు సత్తిరాజు,ఎంపిడిఒ,కెవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


భీమనపల్లిలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి విశ్వరూప్

కోటసత్తెమ్మను దర్శించుకున్న పలువురు ప్రముఖులు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని పసలపూడిలో నూతనంగా నిర్మించిన కోట సత్తెమ్మ ఆలయాన్ని నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు, మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు తదితర ప్రముఖులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ కోట సత్తెమ్మ దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం చేశారు. రూ.30 లక్షలతో నిర్మించిన ఆలయానికి నిడదవోలు ఎంఎల్ఎ రూ.2లక్షలు విరాళం అందించారని సర్పంచ్ కట్టా లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి సహకరించిన పంచాయతీ సభ్యులకు, గ్రామస్తులకు, దాతలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, ఎంపిటిసి సభ్యులు కట్టా వెంకటలక్ష్మి, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ షాజహాన్, మాజీ ఎంపిపి వల్లేపల్లి రాజా, మద్దుకూరి శ్రీమన్నారాయణ, పార్థసారథి, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవాలయంలో అన్నదానం...

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడిలోని శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అన్నదానం నిర్వహించారు. మాఘ పౌర్ణమి సందర్భంగా శ్రీరాజ్యలక్ష్మి లక్ష్మీనారాయణ శాంతి కళ్యాణం నిర్వహించారు. ఆలయ అర్చకులు గోవర్ధనం మదన గోపాల ఆచార్యులు, గోవర్ధనం శ్రీనివాస చక్రవర్తుల పూజా కార్యక్రమాలు చేపట్టారు. అంనతరం అన్నదానం చేశారు.

పని భారం తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ఉపాధ్యాయులకు పని భారం తగ్గించడంతో పాటు విద్యార్థులకు వర్క్ షీట్లు భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావును కోరామని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తెలిపారు. పదవ తరగతి ఇన్విజిలేషన్, మూల్యాంకన సమయంలో వ్యాధిగ్రస్తులకు, బాలింతలకు మినహాయింపు ఇవ్వాలని కోరామన్నారు. అలాగే అనేక ఉపాధ్యాయ సమస్యలను డిఎస్ఇఒ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. తన పరిధిలో గల అంశాలను పరిష్కరిస్తానని డిఎస్ఇఒ హామీ ఇచ్చారని తెలిపారు. డిఎస్ఇఒను కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి సువర్ణ రాజు నిడదవోలు నగర కార్యదర్శి రమేష్ ఆడిట్ కమిటీ సభ్యులు థామస్ ఉన్నారు. డిఎస్ఇఒకు పూలబొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంఎల్ఎ ద్వారంపూడి వ్యాఖ్యలపై ఆగ్రహం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబుపై ఇటీవల కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అగ్నికుల క్షత్రియులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి ర్యాలీగా వచ్చి సీతారామపురం గుడ్డువాని తూము సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వాడ్రేవు వీరబాబు, వైదాడి నూకరాజు, బర్రె లక్ష్మీనరసింహరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మల్లాడి వరదరాజు, సంగాడి కామేశ్వరరావు, పి.సోమరాజు, వీరబాబు, సీతారామరాజు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని రాష్ట్ర పెట్టుబడులు మరియు మౌలిక వసతుల శాఖ ముఖ్య కార్యదర్శి తాళ్ళ సత్యనారాయణ మూర్తి సూచించారు. మండలంలోని కొత్తలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కాశి వాసు అధ్యక్షతన శనివారం విద్యార్థులకు లక్ష్య సాధన కు ప్రేరణ మార్గాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిఎస్ఎన్.మూర్తి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విభిన్నంగా ఆలోచించడం ద్వార మంచి ఫలితాలు సాధించ వచ్చునన్నారు. పబ్లిక్ పరీక్షల పై ఉన్న భయాలను వదలి స్వేచ్ఛగా పరీక్షలు రాయడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. అనంతరం సరస్వతి ముత్యాలు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా టెన్త్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిలకు పరీక్ష అట్టలను అందజేశారు. కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయులు మరియు ట్రస్ట్ సభ్యులు తాళ్ళ సాంబ మూర్తి, నాతి శ్రీను, జంగారెడ్డి రమేష్, గేదెల నానాజీ, బొంతు శ్రీను, సబ్బతి శేఖర్ విత్తనాల ప్రసాద్ గుబ్బల గోపి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిఎస్ఎన్.మూర్తి

విద్యాహక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-మామిడికుదురు

విద్యా హక్కు చట్టం అమలుపై పి.గన్నవరం మండలశాఖ కార్యాలయంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు శనివారం మండల విద్యాశాఖాధికారులు కోన హెలీనా, సిహెచ్.వీరభద్రానందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రయివేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు, మరియు ఫీజు వివరములపై అవగాహన కల్పించాలని వెల్ఫేర్ అసిస్టెంట్ లకు వివరించారు. వెబ్ సైట్ లో రిజిస్టర్ లాటరీ ద్వారా సీట్లు కేటాయింపు వివరాలు తెలియపరచాలన్నారు.


పి.గన్నవరంలో విద్యాశాఖాధికారులు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు అవగాహన

మందేశ్వర స్వామి ఆదాయం రూ.2,50,208

ప్రజాశక్తి-కొత్తపేట

మందపల్లి గ్రామంలో వేంచేసియున్న మందేశ్వర స్వామి వారి దేవస్థానంలో నందు శనివారం తైలాభిషేకములు ద్వారా రూ.97,121, మనియార్డర్లు ద్వారా రూ.9366, అన్న ప్రసాదం విరాళాలుగా రూ.1,43,721 లు మొత్తంగా రూ.2,50,208లు ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణాధికారిని కె. విజయలక్ష్మి తెలిపారు కాకినాడ జిల్లా తాళ్లరేవుకు చెందిన పాలూరి రామకృష్ణ (రాంబాబు), మాణిక్యాంబ దంపతులు స్వామి వారి అన్నప్రసాదానికి రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీ, ఒంగోలు వైస్ ఛాన్సలర్ మారెడ్డి అంజిరెడ్డి దంపతులు స్వామి వారిని దర్శించుకొనియున్నారు అనంతరం అర్చకులు, వేదపండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం దేవస్థానం ఇఒ కె. విజయలక్ష్మి స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

వాలంటీర్లకు పురస్కారాల అందజేత

ప్రజాశక్తి-ఐ.పోలవరం

కేశనకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న క్షత్రియ పరిషత్ కళ్యాణ మండపం వద్ద శనివారం వాలంటీర్లకు వదనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ హాజరై గా 345 మంది వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు అందజేశారు. అనంతరం వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. మండల కన్వీనర్ పిన్నమ్మరాజు వెంకటపతి రాజు ఆధ్వర్యంలో స్థానిక ఎం.పి.పి.మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్‌పిటిసి.సభ్యులు ముదునూరి సతీష్ రాజు,సర్పంచ్ బీర సత్యకుమారి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గుత్తెనదీవి నూతన సచివాలయాన్ని ఎంఎల్ఎ ప్రారంభించారు. జలజీవన్ మిషన్ ద్వారా రాఘవేంద్రపురం, కరవాకుల్లంక జగనన్న కాలనీలో రూ.88.50 లక్షలతో మంచి నీటి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, ఎస్‌సి కాలనీలో ఇంటర్నల్ గ్రావెల్ రహదారులకు నిర్మాణానికి రూ 15లక్షలతో శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్.ఎం.పి.పి పిన్నమరాజు సత్యనారాయణ రాజు, ఎఎంసి. చైర్మన్ కుడుపూడి శ్రీమన్నారాయణ, కోరుకొండ సత్యనారాయణ, కేశనకుర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు ఇందుకూరి రంగరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ముమ్మిడివరం ఎంఎల్ఎ సతీష్‌కుమార్

ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సత్కారం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

భవనాల నిర్మాణంలో ప్రతిభ కనబరిచిన భీమనపల్లి-1 సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఆశపు భరత్ లోకేష్, భీమనపల్లి-2 సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ తిరుగుళ్ల సత్య కృష్ణలను సత్క రించారు. భీ మ న వ ల్లి పంచాయతీ పరిధిలో శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పలు భవనాలను ప్రారంభించారు. అనంతరం ఇంజినీరింగ్ అసిస్టెంట్లు భరత్ లోకేష్, సత్యకృష్ణలను సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, పంచాయతీరాజ్ డిఇఇ, పిఎస్ రాజ్ కుమార్, ఎఇ వి.రాధాకష్ణ, నాయకులు జంపన బాపిరాజు, రాయపురెడ్డి నాగు, మానేదుర్గ,యాళ్ల చిన్నలు దుశ్శాలు వాలు కప్పి అభినందించారు.


సత్కార కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఆలమూరు
O.S. No. 26/2022

Between:
State Bank of India, Chemudulanka Branch, Rep. by its Manager, Chemudulanka, Alamuru Mandal, Alamuru *...Plaintiff*
AND
Gurrala Manikanteswari and Others *...Defendants*
D-2: Dasari Abbayi, S/o. Veerraju, Hindu, aged 55 years, Agriculture, D.No. 3-10, Near Chintalamma Temple, Pottilanka, Kadiam Mandal. **...2nd Defendant**

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 07-3-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎం.రఘునాథ్**
24-2-2024 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో, అమలాపురం
I.A. 424/2023 in O.S. 23/2017

Between :
నడింపల్లి వెంకటపతిరాజు ...పిటీషనరు / వాది
మరియు
నడింపల్లి సత్తిరాజు వగైరాలు ...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To,
R_8 : **నడింపల్లి సుభద్రాదేవి**, 67 సం॥లు W/o. (లేటు) వెంకట కృష్ణంరాజు, రాజుపాలెం, H/o. కొమరగిరిపట్నం, అల్లవరం మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
R_9 : **సయ్యపురాజు విజయ**, 51 సం॥లు, W/o. వెంకట సత్యనారాయణరాజు, రాజుపాలెం, H/o. కొమరగిరిపట్నం, అల్లవరం మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
R_{10}: **నడింపల్లి రవికుమార్**, 49 సం॥లు S/o. (లేటు) వెంకట కృష్ణంరాజు, రాజుపాలెం, H/o. కొమరగిరిపట్నం, అల్లవరం మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
...8, 9, 10 రెస్పాండెంట్లు

పై నెంబరు దావాలో D_3 అయిన నడింపల్లి వెంకట కృష్ణంరాజు గారి మరణానంతరం వారి వారసులుగా మీలో 8, 9, 10 రెస్పాండెంట్లు అయిన మిమ్ములను పార్టీలుగా చేర్చవలెనని పిటీషనరు / వాది గారు పెట్టిన పిటీషనులో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు వచ్చినా తీసుకోని కారణంగా ఈ పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసు పంపిస్తూ వాయిదా **ది. 04-03-2024 సం॥రం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేట్ గారి ద్వారా గానీ పైన తెలిపిన కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి అనుమతితో)
నడింపల్లి సత్యనారాయణరాజు
నల్లా రవిప్రసాద్, అడ్వకేట్స్
అమలాపురం. అమలాపురం.
ది.23-2-2024 సెల్: 94401 12512, 98664 78976

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 149/2023

Between:
బొద్దేటి సతీష్‌కుమార్ -వాది
మరియు
కాటంరెడ్డి జోగామణి, వగైరా -ప్రతివాద్లు
To:
D-1: కాటంరెడ్డి జోగామణి, W/o. కృష్ణ, వయస్సు 50 సం॥లు, డో.నెం. 2-31, ఆంజనేయస్వామి గుడి వీధి, కొండపల్లి, పెద్దాపురం మండలం.
D-2: కాటంరెడ్డి శివశంకర్ @ శివ, S/o. కృష్ణ, వయస్సు 30 సం॥లు, డో.నెం. 2-31, ఆంజనేయస్వామి గుడి వీధి, కొండపల్లి, పెద్దాపురం మండలం.

పై నెంబరు దావాలో మీరు ప్రతివాదులై వున్నారు. పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమనులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు పై నెంబరు దావాలో సమనులు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు దావాలో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది. 27-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున ఈ దావాను శ్రీ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.
సిహెచ్.కె.దుర్గారావు
సిహెచ్.చంద్రశేఖర్
అడ్వకేట్స్, పెద్దాపురం
సెల్: 9848321584

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 410/2023, O.S. 149/2023

Between:
బొద్దేటి సతీష్‌కుమార్ -పిటీషనరు
మరియు
కాటంరెడ్డి జోగామణి, వగైరా -రెస్పాండెంట్లు
To:
R-1: కాటంరెడ్డి జోగామణి, W/o. కృష్ణ, వయస్సు 50 సం॥లు, డో.నెం. 2-31, ఆంజనేయస్వామి గుడి వీధి, కొండపల్లి, పెద్దాపురం మండలం.
R-2: కాటంరెడ్డి శివశంకర్ @ శివ, S/o. కృష్ణ, వయస్సు 30 సం॥లు, డో.నెం. 2-31, ఆంజనేయస్వామి గుడి వీధి, కొండపల్లి, పెద్దాపురం మండలం.

పై నెంబరు పిటీషనులో మీరు రెస్పాండెంట్లు అయి వున్నారు. పై నెంబరు పిటీషనులో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పిటీషనులో నోటీసు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. సదరు పిటీషనులో మీకు ఎటువంటి అభ్యంతరములు ఉన్న స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది. 27-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున పిటీషను శ్రీ కోర్టు వారు తీర్మానించుదురని తెలియజేయడమైనది.
సిహెచ్.కె.దుర్గారావు
సిహెచ్.చంద్రశేఖర్
అడ్వకేట్స్, పెద్దాపురం
సెల్: 9848321584

పాళమ్మ అమ్మవారికి వెండి చీర సమర్పణ

ప్రజాశక్తి -మామిడికుదురు

ఈదరాడ గ్రామ దేవత పాళమ్మ అమ్మ వారికి శనివారం దాత వెండి చీర సమర్పించారు. యెరుబండి సత్య రామకృష్ణారావు అన్నపూర్ణ దంపతుల కుమారుడు నాగేశ్వరరావు(నరేస్), సంతోషి మహాలక్ష్మి దంపతులు అమ్మవారికి రూ.1,42,000 విలువగల వెండి చీరం అందజేశారు.

ఈ సందర్భంగా దాత దంపతులను ఆలయ నిర్వాహకులు అభినందించారు.